కిస్‌మీ స్టోరీస్ 9

# మాళవిక థాంక్స్

● అక్కపెద్ది వెంకటేశ్వరశర్మ

"పెళ్ళాన్ని పక్కలో వేసుకుని పడుకుంటే రగ్గు కింద వెచ్చ వెచ్చగా, మెత్త మెత్తగా ఆ స్పర్శ నరాలకి హాయి హాయిగా సోకుతూంటే చలిగిలి బలాదూరై పోవాల్సిందే... కానీ... ప్చ్..."

పుట్టింటికి వెళ్ళిన భార్యని తలుచుకుంటూ అసహనంగా సోఫాలో కదిలాడు అర్జున్‌రావ్. అతడిలో అసహనానికి కారణం, కాలు బయట పెట్టడానికి కూడా వీల్లేకుండా ఎడతెరిపి లేకుండా కుంభవృష్టిలా కురుస్తూన్న ఆడివాన- తు... ఫా...ను!

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫానుగా మారి మరింత బలపడి ఉధృతంగా ఉప్పెనగా గోదావరి జిల్లాలని ముంచెత్తబోతోందని టీవీల్లో, రేడియోల్లో ప్రతి అరగంటకీ వెదర్ డిపార్ట్‌మెంట్‌వాళ్లు హెచ్చరికలు చేస్తున్నారు.

కాకినాడ టౌన్ మొత్తం తుఫాన్ గుప్పిట్లో గిలగిల్లాడిపోతుంది. ఏ క్షణాన ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని తీరప్రాంతంలో ప్రజలు హడిలి పోతూండే... అర్జున్‌రావు మాత్రం పుట్టింటికెళ్లిన భార్యని తలుచుకుని చికాకు పడుతున్నాడు. కనీసం ఫోన్లోనైనా మాట్లాడదామనుకుంటే అదీ మూగపోయింది.

ఈ చలిరాత్రి వేళ అరుంధతి పక్కనుంటే ఎంత బావుండేది... యీ వయసులో పెళ్లాన్ని ఏమైనా చేసుకోవడం, చేసుకోక పోవటం కాదు... రగ్గు కింద వెచ్చటి తోడు... ముడుచుకుపోయే నరాలు మడతలు విచ్చుకునేంత దగ్గరగా కాలూ చెయ్యీ మీదేసుకుని దగ్గరగా లాక్కుని పడుకుండే ఎంత హాయిగా మజాగా ఉంటుంది!

ఖాళీ అయిన విస్కీ గ్లాస్‌ని టేబుల్ మీద పెట్టాడు. కిటికీలూ తలుపులూ మూసేసినా బయట కురుస్తూన్న వర్షం చప్పుడు గీజమంటూ రొదలా వినిపిస్తూనే వుంది.

కడుపులోకి జారిన విస్కీ వెచ్చగా నరాలని తాకుతూండే కళ్లు మత్తుగా మూతలు పడుతున్నయ్. రెండు రోజులుగా ఇదే పరిస్థితి.

బయటికి వెళ్లటం లేదు. బంగాళాలో... యిలా ఒంటరిగా... తోచకుండా... పిచ్చెక్కిన స్థితిలో...!

** ** ** **

దాదాపు యాభయ్ ఏళ్ల వయసుంటుంది అర్జున్‌రావ్‌కి. మనిషి ఎత్తుగా, దృఢంగా, బలిష్టంగా కనిపిస్తాడు.

చిన్నప్పటి నించీ ఏ పని చేసినా ఏకాగ్రతతో తదేక ధ్యానంతో చేయటం అలవాటతడికి. ఆ అలవాటే ఓ ప్రభుత్వరంగ సంస్థలో అతడిని ఏరియా మేనేజర్ స్థాయికి ఎదిగేలా చేసింది. అతడి సిన్సియారిటీ, సమర్థతని గమనించిన మేనేజ్‌మెంట్ ఇటీవలే సీనియర్ ఏరియా మేనేజర్‌గా ప్రమోట్ చేసింది. ఓ బంగళానీ, కారునీ సర్వెంట్‌నీ ఇచ్చింది.

ఆ బంగళాలో ఉండేది అర్జున్‌రావ్, అతడి భార్య అరుంధతీ- అంతే. జీవితంలో అన్నీ ఉన్నా పిల్లలు లేకపోవటంతో ఏదో వెలితి వాళ్ళిద్దరినీ బాధించేది. నిజం చెప్పాలంటే ఆ కారణం వల్లే మానసికంగా భార్య మీద ఎక్కువ ఆధారపడేవాడతను.

పగళ్లు ఆఫీసులో ఎంత డిసిప్లిన్డ్‌గా ఉద్యోగ బాధ్యతల్ని నిర్వహిస్తాడో, రాత్రిళ్లు అంత టంచన్‌గానూ పక్కలోకి భార్య ఉండాల్సిందే!

"నేను పక్కలో లేకపోతే నిద్ర పట్టదేం పాపం" అని పట్టించేది. అరుంధతి నలభయ్యేళ్లు దాటినా యవ్వనపు ఛాయలు తరిగిపోని భార్య అందాలని తనివారా హత్తుకు పోతూ చెప్పేవాడతను.

"నువ్వేమైనా అనుకో. నాకన్నీ ఖచ్చితంగా కావాలి. ఉద్యోగం ఎంత సిన్సియర్‌గా చేస్తానో, భోజనం అంత కమ్మగానూ ఆరగిస్తాను. అలాగే పక్కలో పెళ్లాం కూడా..."

"సిగ్గు లేకపోతే సరి... యీ వయసులో కూడా యావ చావలేదు మీలో..." విసుక్కునేదావిడ ముసిముసిగా నవ్వుకుంటూ.

"చెప్పాగా... నీ తొడ మీద కాలేసుకుని పడుకోకపోతే నాకు నిద్రేపట్టదు... ఏం చేయను? అది నా వీక్‌నెస్" సిన్సియర్‌గా ఒప్పుకునేవాడతను.

అలాంటి అరుంధతి వారం క్రితం ఎగ్గొట్టడానికి వీల్లేని ఓ దగ్గరి బంధువుల పెళ్లికి గుంటూరు వెళ్లింది. అప్పట్నించీ పిచ్చి పిచ్చిగా ఉందతడికి. తుఫాన్ వల్ల రెండ్రోజుల్లో రావాల్సిన అరుంధతి పుట్టింట్లోనే ఉండిపోయింది. రెండ్రోజుల క్రితం దాకా రాత్రి పడుకునే ముందు ఫోనయినా చేసేవాడు.

ఇప్పుడా ఛాన్సూ లేదు...

భయంకరమైన తుఫాన్ బయట... భరించలేని ఒంటరితనం లోలోపల... దాన్ని తరిమేసే ప్రయత్నంలో విస్కీ... నరాల్లో వెచ్చటి ఆవిర్లు...

సర్వెంట్ వంట చేసి హాట్‌పేక్‌లో పెట్టేసి అవుట్ హౌస్‌లోకి వెళ్ళిపోయాడు. వాడు వెళ్లగానే బాటిల్‌ని ఓపెన్ చేశాడు అర్జున్‌రావ్.

మధ్య మధ్య జీడిపప్పుతో, కారపు శనగలతో, చిప్స్‌తో కడుపులోకి దిగుతూన్న విస్కీ మత్తుగా శరీరాన్ని దూదిపింజలా తేలిపోయేలా చేస్తోంది.

అంచుల దాకా విస్కీ కలిపి ఉంచుకున్న గ్లాసుని స్టూల్ మీంచి అందుకున్నాడు మళ్లీ.

సరిగ్గా అప్పుడు మోగింది కాలింగ్ బెల్.

** ** ** **

అప్రయత్నంగానే వాల్‌క్లాక్‌కేసి చూశాడు అర్జున్‌రావ్.

రాత్రి తొమ్మిది దాటింది.

ఇంత రాత్రివేళ... తుఫానులో... ఎవరై ఉంటారు?

ఆలోచిస్తూండగానే మరోసారి కాలింగ్

★ ఖాళీ అయిన టీకప్పుని కింద పెట్టడానికి కొద్దిగా పక్కకి వంగిందామె. చాలీ చాలని టవల్ అలా ఒంగటంతో ఒళ్లోకి జారిపోయిన పల్చటి చీరకొంగు మాత్రమే ఆచ్ఛాదనగా ఉన్న బిగువైన రొమ్ములు బంతుల్లా బరువుగ్గా ఊగినయ్.



బెల్ గీజుమని శబ్దం చేసింది.

అనహనంగా సోఫాలోంచి లేచెళ్లి డోర్ ఓపెన్ చేశాడు.

నిలువెల్లా వర్షంలో ముద్దయిపోయి ఓ పాతికేళ్ల యువతి గుమ్మం బయట కనిపించింది.

"ప్లీజ్... లోపలికి రావచ్చాండీ."

తలుపు తెరవగానే ఆకాశంలో మెరిసిన మెరుపు వెలుగులో ఆ యువతి శరీరాన్ని అతుక్కుపోయిన నైలెక్స్ చీరలోంచి ఒంపు సొంపులు అస్పష్టంగా కన్పించినయ్.

చూపుల్ని మరల్చుకుంటూ అడిగాడతను.

"ఎవరు నువ్వు?"

"ప్లీజ్... చలికి ప్రాణాలు పోయేలా ఉన్నయ్. ముందులోపలికి రానిస్తే నా గురించి చెబుతాను" చలికి గజగజలాడిపోతూ అందామె చేతులు జోడిస్తూ.

ఏమనుకున్నాడోయేమో తలూపాడతను.

అందుకోసమే ఎదురు చూస్తూన్నట్టుగా గభాల్న లోపలికొచ్చిందా యువతి.

తను నిలబడిన చోటంతా తడిసిపోతూన్న కార్పెట్‌ని చూసినొచ్చుకుంటూ అది గబగబా.

"నేనిలాగే నిలబడితే డ్రాయింగ్ రూమంతా మడుగై పోతుందేమో, బాత్ రూమ్ చూపిస్తే బట్టలు పిండుకుంటాను."

ఆమె ముఖంలో మొహమాటం, మాటల్లో సౌమ్యత అర్జున్‌రావ్‌ని మాట్లాడకుండా చేసినయ్.

అప్రయత్నంగానే హాల్‌కి ఎటాచ్ చేసున్న బాత్‌రూంని చూపించాడు చేత్తో.

తన చేతిలో ఉన్న సూట్‌కేస్‌ని గోడ వారగా పెట్టి గబగబా బాత్‌రూంలోకి పరిగెత్తిందామె.

తెరిచున్న మెయిన్ డోర్‌లోంచి వర్షం జల్లులు జల్లులుగా లోపలికి గాలితో వినురుగా పడుతూంటే మూసేసి వెనక్కి తిరిగాడు.

ఎవరా అమ్మాయి... ఇంత రాత్రి వేళయీ పెనుతుఫాన్‌లో సూట్‌కేస్‌తో ఎక్కడినించు వస్తోంది... ఎవరింటికి వెళ్లాలో... రకరకాల ప్రశ్నలు క్షణాల్లో కందిరీగల్లా చుట్టు ముడుతున్నయ్ అతడిని.

"ఇఫ్ యూ డోంట్‌మైండ్... పొడి చీరేదైనా యిస్తే..." బాత్‌రూం తలుపుని ఓరగా తెరుస్తూ అర్థిస్తూన్న గొంతుతో అందాయువతి.

ఎంత ధైర్యం?

పరాయి మగాడి గదిలోకొచ్చి బాత్‌రూం లోంచి పొడి చీరేదైనా యిమ్మని అడుగుతోం దంటే ఏమనుకోవాలి?

ఆమె కేరెక్టర్ టాజై ఉండాలా లేక తన వల్ల ప్రమాదం లేదనే భరోసానా?

అల్మైరాలోంచి పొడి టవల్నీ అరుంధతి చీరని యిచ్చాడు. బాత్‌రూంలోంచి చేయి చాచి అందుకుంటూ మెరిసే కళ్లతో అందామె.

"థేంక్స్..."

ఆ కళ్లలో మెరుపుకి అర్జున్‌రావ్ నరాలు జివ్వుమన్నయ్.

పెళ్లయిన పాతికేళ్లలో అరుంధతి తప్ప మరో ఆడది తెలియదతడికి ఆ అవసరం రాలేదు కూడా!

ఇన్నేళ్ళ తర్వాత హఠాత్‌గా అనూహ్యం గా ఓ ఆడపిల్ల ధాక అతడి ఊహాలని ఉక్కిరి బిక్కిరి చేసేస్తోంది.

బయట తుఫాన్... హోరెత్తే చలిగాలి...



నరాల్ని వెచ్చబరుస్తూన్న విస్కీ... అరుంధతి లేని ఒంటరితనంతో పిచ్చిగా ఉన్న ఊహాలన్నీ ఒక్కసారిగా రెక్కలు విప్పుకుంటున్నాయ్.

ఆమె బాత్‌రూంలోంచి వచ్చేలోగా కిచెన్‌లో ఉన్న ఫ్లాస్క్‌లోంచి వేడి వేడి టీని కప్పులో పోసి తీసుకొచ్చాడు అర్జున్‌రావ్.

కనకాంబరం రంగు అరుంధతి చీరని ఒంటికి చుట్టు బెట్టుకుని టవల్‌ని భుజం మీదేసుకుని జుట్టు తుడుచుకుంటూ బయటికి వచ్చిన ఆమెకేసి రెప్పవాల్చకుండా చూస్తున్నాడతను.

అచ్చం పాతికేళ్ల క్రితం అరుంధతి ఎంత అందంగా ఉండేదో అంత గొప్ప ఆకర్షణ కన్పిస్తోందా యువతిలో.

టీ కప్పు అందుకుని సోఫాలో కూచుంటూ 'థేంక్స్' అందామె.

ఆమె ముఖంలోకే తదేకంగా చూస్తున్నాడు అర్జున్‌రావ్. పూర్తిగా తడిసిపోయిన జుత్తు వచ్చటి చెంపల మీదుగా వంకీలు తిరిగింది. తుడుచుకున్నా తడితడిగా చర్మం మెరుస్తోంది పారదర్శకంగా...

గాలి దుమారంలో చిక్కుకుపోయిన ఎండుటాకులా ఉద్రేకంలాంటి భావన తలెత్తుతూంటే అతికష్టం మీద నిగ్రహించుకుంటూ అడిగాడు.

"ఏ ఊరు మీది?"

"ఈ ఊరే... గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గరే మా యిల్లు" ఖాళీ అయిన టీ కప్పుని కింద పెట్టడానికి కొద్దిగా వక్కకి వంగిందామె. దాలీ చాలని టవల్ అలా ఒంగటంతో ఒళ్లోకి జారిపోయి వల్చటి చీరకొంగు మాత్రమే అచ్ఛాదవగా ఉన్న బిగువైన రొమ్ములు బంతుల్లా బరువుగా ఊగినయ్.

మరుక్షణం... జారిన టవల్‌ని గుండెల మీద వేసుకుంటూ ఏమీ జరగనట్టే నిశ్శబ్దంగా ఉండిపోయిందామె.

ఆమె నిశ్శబ్దాన్ని భరించలేనట్టు సోఫాలోంచి లేచి కిటికీ దగ్గరకొచ్చాడు అర్జున్‌రావ్. బయట వర్షం ఏకధారగా కురుస్తున్న శబ్దం విన్పిస్తోంది. ఇప్పట్లో తగ్గే సూచనలేవీ కన్పించటం లేదు.

ఈ ఊరే అయితే సూట్‌కేస్‌తో రాత్రివేళ... తుఫాన్‌లో... అనలేమీ మాట్లాడదేం?

ఉన్నట్టుండి బరస్ట్ అయినట్టుగా రెండు చేతుల మధ్యా ముఖం దాచుకుని బిగ్గరగా ఏడ్వటం మొదలు పెట్టిందా యువతి.

కంగారుగా చుట్టూ చూశాడు. ఆమె ఎవరో, ఎందుకేడుస్తోందో, యీ పరిస్థితిలో తనేం చేయాలో తెలియని అయోమయంగా అతడిలో.

అదేక్షణంలో అరుంధతి కట్టుకున్న చీరలో ఆమెని చూస్తూంటే ఏవేవో ఆశలు అంతర్గతంగా తలెత్తుతున్నయ్.

"ప్లీజ్... ఏడవద్దు అనలెవర్నువ్వు..." ఆమె దగ్గరగా నడిచి అన్నాడు. బేలగా తలెత్తిందామె. వర్షంలో తడిసిన పావురంలా ఆ కళ్లలో విషాదఛాయలు... ఎందుకో అంత దగ్గరగా చూస్తూంటే ఆమెనలాగే దగ్గరగా గుండెలకి హత్తుకుని ఓదార్చాలనిపిస్తోంది.

"నీ బాధ ఎందుకో నాకు తెలియదు... అనలెవర్నువ్వు?" లాలనగా అడిగాడు.

జవాబు చెప్పకుండా వెక్కుతూ ఏడుస్తోందామె.

"ఛఛ.. ఏంటిది చిన్నపిల్లలా... ఎవర్నువ్వు?" ఆమె వక్కనే కూచుంటూ భుజం మీద చేయి వేశాడు.

అంతే...

బావురుమంటూ వసిపిల్లలా అతడిని కావిలించుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది. తన ఛాతీని తాకుతూన్న ఆమె స్పర్శ... గరుగ్గరుగ్గా అరుంధతి చీరలోంచి... మెత్త మెత్తగా ఆమె నాజూకైన శరీరం.. తెల్లటి భుజాలు... గుండ్రటి వక్షోజాలు...

యిద్దరి మధ్యగా ఆమె ఛాతీ మీదకి జార్చాడు నుతారంగా.

ఆమె అభ్యంతరం చెప్పలేదు. ఏడుస్తూనే ఉంది కదిలిపోతూ.

"ప్లీజ్... ఏడవకండి... తప్పు... మీ బాధేంటో చెప్పండి.. నాకు చేతనైన సహాయం చేస్తాను... ఐ ప్రామిస్..." అంటూనే మరో చేత్తో ఆమె నడుముని చుట్టేసి మెత్తగా కౌగలించుకుంటున్నాడు.

భార్య తప్ప మరో ఆడదాని స్పర్శకూడా ఎరగని అర్జున్‌రావు శరీరం జ్వరం వచ్చినట్టు వణికిపోతోంది. దానికి తోడు దగ్గరికి తీసుకున్నా తోసేయని ఆమె పరిస్థితి మోహాన్ని రెట్టింపు చేస్తోంది.

ఆమెనలాగే ఒళ్లోకి ఒరిగిపోయేలా లాక్కుంటూ ఓదారుస్తూన్నట్టుగా అన్నాడు.

"నేనెవరో తెలుసా... కాకినాడ మొత్తంలో నేను ఓ ఫోన్ చేస్తే చాలు... చాలా పనులు యీజీగా నిమిషాల్లో అయిపోతయ్. మరేం భయపడకు... నీ బాధేంటో చెప్పు" అంటూనే నెమ్మది నెమ్మదిగా మునివేళ్లతో ఆమె ఉదరభాగాన్ని స్పృశిస్తున్నాడు. టవల్

**★ నెమ్మదిగా మునివేళ్లతో ఆమె ఉదరభాగాన్ని స్పృశిస్తున్నాడు. టవల్ జారిపోయి బ్లౌజ్ కూడా లేని అర్ధనగ్న భంగిమలో తడిసిన ఆమె అందాలు పుష్టిగా అతడి కళ్లముందు జలతారు పరదాలని కప్పేస్తున్నయ్.**

పెళ్లయిన పాతికేళ్ల తర్వాత అరుంధతి తప్ప మరో ఆడదాని స్పర్శ కల్గిస్తూన్న ఆవేశం... నన్నగా రాజుకున్న కోరిక క్షణాల్లో తుఫాన్ వేళ కల్లోల సముద్రంలా మారిపోతోంది.

ఒంటరిగా... విస్కీతోడో కొడుతూన్న నరాలు పురులు నిప్పుకుంటున్నయ్.

తను కాస్త చొరవ తీసుకుంటే చాలు యీ చలిరాత్రి వేళ ఆమె అందాలని తను సొంతం చేసుకోవచ్చు

కానీ ఛ... ఛ... ఏదో అవదలో ఉండి బాధలో ఉన్న యువతి గురించి యిలా అలోచించడం తప్పేమో... ఆమె నిజంగా అమాయకురాలేనేమో... తను తొందరపడితే గోలవుతుందేమో...

కానీ ఏ అలోచనా లేకపోతే యింత పెద్ద టౌన్‌లో తన యింటి తలుపే ఎందుకు తట్టాలి... అదీ ఆమెదీ యీ ఊరేనని చెపుతూ...

వెచ్చటి ఆమె ఊపిరి ఛాతీ దగ్గర బుసల్లా కోరికని పొంగిస్తూంటే అప్రయత్నంగానే తన కుడిచేతిని ఆమె తల మీద వేశాడు. నిమురుతూన్న ఆ చేతిని ఆపే ప్రయత్నం చేయలేదామె. తలమీంచి మెల్లిగా భుజం మీదికి, అక్కడ్నించి జారిపోయి బ్లౌజ్ కూడాలేని అర్ధనగ్న భంగిమలో తడిసిన ఆమె అందాలు పుష్టిగా అతడి కళ్ళ ముందు జలతారు పరదాలని కప్పేస్తున్నయ్.

కన్నీళ్లు తుడుచుకుంటూనే నవ్విందామె సమ్మోహనంగా. ఆ నవ్వే గ్రీన్ సిగ్నల్‌లా అనిపించి చేతులకి పని చెప్పాడు అర్జున్‌రావ్.

వయ్యారాలు పోతూ అతడి చేతుల మధ్య మెత్తగా నలుగుతోందామె.

కసిగా కౌగలించుకుంటే 'అబ్బా' అంది గోముగా.

పెదాలని పెదవులతో పెనేస్తే 'నెప్పి' అంది బాధగా.

నిలువెల్లా చెలరేగిపోతూంటే ఆ దూకుడుని భరించలేనట్టు... "మెల్లిగా బాబూ... తేరగా దొరికానని... మళ్ళీ నా మొగుడికి పనికి రాకుండా చేస్తారేంటి కొంపతీసి... ఏంటో జోరూ.." అంటూ రెచ్చగొట్టింది.

దాంతో అర్జున్‌రావు పులైపోయాడు.

యాభయ్యేళ్ల వయసులో కూడా పాతికేళ్ల పడుచుపిల్ల చేత 'అబ్బో...' అనిపించేంత దూకుడు తనలో ఉన్నందుకు లోలోపలే మురి

సపోతూ ఆమెని సోఫాలో వెల్లికిలా తోసేసి ఏకదీక్షతో ఆమె అందాలని జుర్రుకోవటం మొదలు పెట్టాడు.

... ... ...

పావుగంట తర్వాత...

అలసటగా నుదుట అలుముకున్న చెమటని చీరచెంగుతో తుడుచుకుని చిలిపిగా నవ్వుతూ మెరిసే కళ్ళతో అందామె.

"మీకు అర్జునరావని పేరున్నంత మాత్రాన అంత జోరుగా ఊపిరాడనీయకుండా చంపెయ్యాలేంటి?"

ఆ ప్రశంసకి అతడి ఛాతీ అరెకరమంత విశాలమైంది.

అదేక్షణంలో మరో విషయం కూడా అర్థమైంది... ఆమెకి తన పేరు తెలుసంటే... తన గురించి పూర్తిగా తెలిసే కావాలనే తన యింట్లోకి అడుగు పెట్టి ఉండాలని!

** ** ** ** **

తెల్లారేసరికి తుఫాన్ తీవ్రత తగ్గింది.. అతడి ఆవేశపు జోరు కూడా!

రాత్రంతా ఆమె పొందులో స్వర్గపు అంచులదాకా విహరించిన ఆనందంతో సంతృప్తిగా తేలిపోతూ అడిగాడు మత్తుగా.

"నిజం చెప్పు... ఎవర్నువ్వు?... ఏం కావాలి నీకు నా నించి?"

ఓ క్షణం పాటు తడి ముఖంలోకి చూసి చేతులు జోడిస్తూ అందామె.

"నా పేరు కళ్యాణి... నా భర్త కాన్టల్ ఆగ్రో యిండస్ట్రీస్ కేషియర్. పేకాట పిచ్చిలో పడి కంపెనీ డబ్బు యాభయ్‌వేలు సొంతానికి వాడేసుకున్నాడు... దాంతో పై ఆఫీసరెవరో ఆయన్ని సస్పెండ్ చేశారు. రేపో మాపో ఉద్యోగం పోయేలా ఉంది. ఇలాంటి వెధవ పని చేసి ఆయన ఉద్యోగాన్ని కాపాడటానికి నాకిష్టం లేదు. కానీ ఏం చేయను... నాకూ నా యిద్దరు పిల్లలకీ మరో ఆధారం లేదు... అందుకే..."

"అందుకే... నేనే ఆ పై ఆఫీసర్నని తెలిసి... కదూ"

జవాబు చెప్పలేనట్టు తలొంచుకుందామె.

"నువ్వే సస్పెండ్ అయిన కేషియర్ భానుమూర్తి భార్యవని ఎలా నమ్మేది?"

జవాబుగా సూట్‌కేస్‌లోంచి ఓ ఫోటోని చూపించిందామె.

ఆ ఫోటోలో కళ్యాణి... ఆమె భర్త భానుమూర్తి... వారం క్రితం సడన్‌గా యిన్‌స్పెక్షన్ చేసినపుడు పట్టుబడి తన చేతుల మీదుగా సస్పెండ్ అయిన కేషియర్ భా... ను... మూ...ర్తి!

"ఈ సంగతి నీ భర్తకి..."

"తెలుసు" నిర్లిప్తంగా ధ్వనించిందామె కంఠం.

"ఆల్ రైట్... నువ్వెళ్ళు" అన్నాడు అర్జున్‌రావ్ ఆలోచనలో పడుతూ.

** ** ** **

రెండ్రోజుల తర్వాత భానుమూర్తి యింటికో రిజిస్టర్ కవర్ వచ్చింది.

"డియర్ భానుమూర్తి! కంపెనీ డబ్బు వాడుకున్న ఎంక్వయిరీ రోజున ఆ డబ్బు కట్టేస్తానని ప్రాధేయపడితే నిన్ను క్షమించేద్దామనుకున్నాను. మొన్న రాత్రి నీ భార్య వానలో తడిసి నా బంగళాకొచ్చింది. ఆమె పరిస్థితి వివరించి చేతులు జోడించినా... నేను జాలిపడే వాడినేమో... కానీ నువ్వు నన్ను నీ భార్య అందాలని ఎరగా వేసి లొంగదీసుకోవాలని ప్రయత్నించావే... అందుకోసం నిన్నెప్పటికీ క్షమించలేను. అస్తరాల్ నాలుగువేల ఉద్యోగం కోసం భార్య శీలాన్ని తాకట్టు పెట్టగల నీలాంటివాడిని కేషియర్‌గా ఉండనిస్తే... అవకాశం దొరికితే ఏ కోటి రూపాయలతోనో కంపెనీ కేటోకరా యిచ్చి పరారైపోవని గ్యారంటీ ఏంటి?.. సో... నీకు సారీ- నీ భార్యకి థేంక్స్..."

చదువుకుంటున్న భానుమూర్తి ఆ ఉత్తరాన్ని ఉండగా విసిరి కొట్టాడు కసిగా.

"ఇడియెట్.. ఉద్యోగం యివ్వలేదు సరికదా... కల్యాణిని ఓ రాత్రంతా..."

## తుంటరి అబ్బాయిలు

చిలిపి వయసులో ...ల్లరి పనులు భలే సరదాగా ...ంటాయి. న్యూయార్క్ హైస్కూ...ల్‌కి చెందిన కొంతమంది విద్యార్థు...లకి ఓ చిలిపి ఆలోచన వచ్చింది. ఆడపిల్లలా స్కర్ట్‌లు, గౌనులు ...వేసుకొని ఓ ఫేషన్ షోలో పాల్గొ...నాలని ప్రయత్నించారు. కానీ వీరి ...ప్రయత్నాన్ని కనిపెట్టిన నిర్వాహ...కులు ప్రయత్నాన్ని మొదట్లోనే ...అడ్డుకున్నారు. అయినా నిరాశ ...చెందక ఫోటోగ్రాఫర్స్‌కి మాత్రం చిలిపిగా ఫోజులిచ్చారు తుంటరి ...అబ్బాయిలు

\- డి.వి.యల్. నరేంద్ర.

